www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

అతివేగం.. అజాగ్రత్త




హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 23 | గురువారం | 22 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4



చావుదెబ్బతిన్నందుకు అవార్డు

## ఇచ్చినట్లున్నారు

పాక్ ఆర్మీ చీఫ్‌కు పదోన్నతిపై బీజేపీ ఎద్దేవా

తొలిఅడుగు, డెస్క్ : ఆపరేషన్ సిందూర్ అనంతరం భారతదేశంపై దాడికి ప్రయత్నించి దారుణంగా దెబ్బతిన్న పాకిస్థాన్.. తన ఓటమిని ఘనంగా సెలబ్రేట్ చేసుకుం టోందని బీజేపీ ఎద్దేవా చేసింది.

2లో..





# జూలైలో స్థానిక ఎన్నికలు.?

- సంక్షేమ పథకాలపై ఫీడ్ బ్యాక్ ఏంటి ప్రజలు ఏమనుకుంటున్నారు?
- పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు
- జూలైలో స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నదని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి హింట్ ఇచ్చినట్లు తెలిసింది.

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : జూలైలో స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నదని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి హింట్ ఇచ్చినట్టు తెలిసింది. మంగళవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో విడివిడిగా మాట్లాడిన సీఎం దాదాపుగా ఒక్కొక్కరితో 45 నిమిషాల పాటు చర్చలు జరిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పార్టీ, ఎమ్మెల్యేల పనితీరు పై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. ఎమ్మెల్యేలు, పార్టీ కేడర్.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రధానమైన హామీలన్నింటినీ పూర్తి చేసేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. రాబోయే మూడున్నరేండ్లు అత్యంత ముఖ్యమని సూచించారు. ప్రణాళిక ప్రకారం వ్యవహరిస్తే మరోసారి గెలవడం సులభతరం అవుతుందని వివరించారు.ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ తదితర అంశాల పై సీఎం చర్చించారు. కాంగ్రెస్? ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో చేపట్టిన, చేపట్టాల్సిన పనులు,

2లో..




సోనియా, రాహుల్‌పై ఈడీ

## సంచలన ఆరోపణలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసు లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల ద్వారా వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. ఈ మేరకు బుధ వారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో

2లో..

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై

## నాటకాలాడుతున్నాయి



తొలిఅడుగు, హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్

2లో..

కాంగ్రెస్ శ్రేణులకు

## మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం



తొలిఅడుగు, హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం గెలవాలని.. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. ఇవాళ(బుధవారం) సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. బ్లాక్, వార్డు అధ్యక్షుల దరఖాస్తులను పీసీసీ పరిశీలకులు పవన్ మల్లాది స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, సన్నవడ్లకు బోనస్, ఇలా

2లో..




స్కూల్ బస్సుపై

## ఉగ్రదాడి

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో పాకిస్థాన్ బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు

2లో..

## దద్దరిల్లిన దండకారణ్యం




28 మంది మావోయిస్టుల హతం

తొలిఅడుగు, డెస్క్ : ఆపరేషన్ కగార్ దూకుడు పెరిగింది. దట్టమైన అడువుల్లో తుపాకులు గర్జిస్తున్నాయి. మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. భద్రతా బలగాలు వారిని రౌండప్ చేస్తూ హతమారుస్తున్నాయి. తాజాగా.. చత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.

2లో..

తెలంగాణలో

## భారీ వర్షాలు



2లో..

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్

తెలంగాణలో అధునాతన సౌకర్యాలతో

## అమృత్ భారత్ రైల్వే స్టేషన్లు




తొలిఅడుగు, హైదరాబాద్ : దేశంలో రోజురోజుకు ట్రైన్‌లలో ప్రయాణిస్తున్న వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో ప్రయాణికులకు కొత్త మౌళిక సదుపాయాల కల్పనతో పాటు, నూతన ప్రయాణసౌకర్యాల కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు రైల్‌లో ప్రయాణించే ప్రయాణికులకు ప్రపంచ

2లో..



బీఆర్ఎస్ వల్లే కృష్ణా

## జలాల్లో అన్యాయం

తొలిఅడుగు,హైదరాబాద్ : బీఆర్ఎస్ హయాంలో కృష్ణా నదీ జలాల పంపకంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో కృష్ణా నదిపై నిర్మించే ఎత్తిపోతల

2లో..

# చావుదెబ్బతిన్నందుకు అవార్డు ఇచ్చినట్లున్నారు

మొదటిపేజీ తరువాయి

భారత సైన్యం ఎదురుదాడిలో సైనికులను, సైనిక స్థావరాలను కోల్పోయి.. అన్నివిధాలుగా పాక్ నష్టపోయింది. అయినప్పటికీ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ కు ప్రభుత్వం 'ఫీల్డ్ మార్షల్' పదోన్నతి కల్పించింది. దీనిపై బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ వ్యంగ్యంగా పేర్కొన్నారు. 'మన సైన్యాన్ని నిలువరించడంలో విఫలమైన అసీమ్ మునీర్ కు పాక్ పదోన్నతి కల్పించింది. ఇది వైఫల్యానికీ అవార్డు ఇచ్చినట్లుంది. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ చావుదెబ్బతింది. 9 ఉగ్రస్థావరాలను భారత సైన్యం నేలకూల్చింది. 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో పాటు వందలాది డ్రోన్‌లను ధ్వంసం చేసింది. పాక్ సైన్యం 70 మందికి పైగా సైనికులను కోల్పోయింది. అయినా, ఆసీమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్‌గా పాకిస్థాన్ పదోన్నతి కల్పించింది' అని మాలవీయ ట్వీట్ చేశారు.

# స్కూల్ బస్సుపై ఉగ్రదాడి

అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

– తీవ్రంగా ఖండించిన హోంమంత్రి..

సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభమయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు.

# దద్దరిల్లిన దండకారణ్యం

మొదటిపేజీ తరువాయి

బుధవారం పోలీసులకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి.. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక జవాన్ మృతి చెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మూడు జిల్లాల భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఉదయం నుంచి జవాన్లకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు సమాచారం.. అంతేకాకుండా పలువురు కీలక నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు .. వరంగల్ ఆర్‌ఈసీలో చదివారు. గంగన్న పేరుతో ఏవోబీలో కేశవరావు కీలక పాత్ర పోషించారు. పార్టీ కేంద్ర కమిటీ సెక్రెటరీ ఎన్కౌంటర్‌లో మృతి చెందడం.. మావోయిస్ట్ పార్టీ చరిత్రలోనే అతి భారీ నష్టంగా పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్ కు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో భారీ వర్షాలు



అయింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు ముఖ్యమంత్రి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీహెచ్ఎంసీ, పోలీస్?, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# జూలైలో స్థానిక ఎన్నికలు !

మొదటిపేజీ తరువాయి




ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, పార్టీ కమిటీలు తదితర విషయాల పై డిస్కస్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరు సీఎం కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. అనంతరం పలు సలహాలు, సూచనలు చేసినట్లుగా తెలిసింది. పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని వివరించారు.అచ్చంపేట నియోజకవర్గంలో సాగునీరు, రోడ్ల ఏర్పాటు, నల్లమల ప్రాంతాన్ని పర్యాటక స్థలంగా మార్చడం, విద్యాసంస్థలకు బిల్డింగుల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని సీఎంకు ఎమ్మెల్యే వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఇందిర సౌర గిరి జల వికాస పథకంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని వ్యవసాయ పంపు సైట్లకు వంద రోజులలో సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించడం, పది రోజుల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల ప్రక్రియ పూర్తిచేయాలని సీఎం సూచించారు. ఇందుకోసం అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలని తెలిపారు.

# సోనియా, రాహుల్‌పై ఈడీ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఈడీ తన వాదనలు వినిపిం చింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నవంబర్ 2023లో నేషనల్ హెరాల్డ్‌తో ముడిపడి ఉన్న రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసే వరకూ ఆ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోనియా, రాహుల్ అనుభవించారని కోర్టుకు తెలిపారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఈడీ గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టాయి. అయితే, సీబీఐ విచారణ అర్ధాంతరంగానే నిలిచిపోగా.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తున్నది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఈడీ ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి




నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది.

# కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయి

మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర



అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో గెలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు, నేతల అందరి ఆశీర్వాదంతో తాను మంత్రిని అయ్యానని.. సిద్దిపేట జిల్లాలో చాలా కార్యక్రమాలు చేస్తున్నానని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు గానూ 20 స్థానాలు గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఉమ్మాపూర్ వద్ద ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో హుస్నాబాద్‌లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాలని కోరుకున్నారు. మహా సముద్రం ప్రాంతం టూరిజం ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. హుస్నాబాద్ టౌన్ నుంచి రాజీవ్ రహదారికి ఫోర్ లైన్ రోడ్డు పనులు జరుగుతాయని తెలిపారు. హుస్నాబాద్‌లో 150 పడకల ఆస్పత్రికి స్థలం చూశామని అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి గౌరవెల్లి ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాలువలను తవ్వడానికి భూసేకరణ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. హుస్నాబాద్ పక్కన చౌటపల్లిలో పారిశ్రామిక కారిడార్ తీసుకువస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# తెలంగాణలో అధునాతన సౌకర్యాలతో అమృత్ భారత్ రైల్వే స్టేషన్లు

మొదటిపేజీ తరువాయి


సేవలను అందించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే దేశంలోని రైల్వే స్టేషన్‌ల పునరుద్ధరించడానికి "అమృత్ భారత్ స్టేషన్" అనే పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్లను రూ.1 లక్ష కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తోంది. అయితే ఇప్పటికే దేశవ్యాప్తంగా 103 రైల్వే స్టేషన్‌లను రైల్వే శాఖ నిర్మించింది. వీటిని గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే, అమృత్ భారత్ పథకం కింద తెలంగాణలోనూ 40 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. అందులో మూడు రైల్వే స్టేషన్‌ల నిర్మాణాలను పూర్తి చేసింది. బేగంపేట్, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్లను పునరుద్ధరించిన రైల్వే శాఖ.. ఎయిర్ పోర్టులను తలపించేలా వాటి రూపురేఖలను తీర్చిదిద్దింది.

# బీఆర్ఎస్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

పథకాలపై జిల్లా అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 813 టీఎంసీల వాటా ఉండగా, రాష్ట్రం విడిపోయాక బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు 299టీఎంసీలు చాలంటూ, ఏపీకి 514 టీఎంసీల వాటాను వదిలేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వంలో లిఖితపూర్వక ఒప్పందం చేసుకుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కేటాయింపులను రద్దు చేసిందని చెప్పారు. విస్తీర్ణం, జనాభా ప్రాతిపదికన తెలంగాణకు కృష్ణా జలాల్లో 70% వాటాను కేటాయించాలని కృష్ణా ట్రైబ్యునల్ బోర్డు ఎదుట తెలంగాణ తరపున వాదనలను తానే స్వయంగా వినిపించినట్లు ఉత్తమ్ గుర్తు చేశారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న ఇద్దరి పై కేసు నమోదు





తొలిఅడుగు, : గడ్డ పోతారం గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిలో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి గడ్డ పోతారం గ్రామ శివారులోని ప్రభుత్వ సర్వే నెం 79లో నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బంది, పోలీసులు సంఘటన ప్రాంతానికి వెళ్లారు. కాగా అక్కడ ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వుతున్న రెండు జేసీబీలను, మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రవీందర్ రెడ్డి తెలిపారు. సంబందిత వాహనాల యాజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై కమిషనర్ విచారణ



తొలిఅడుగు, : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి సమస్యలను పరిశీలించారు. శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి గ్రామంలోని రంగనాథనగర్‌ను సందర్శించిన రంగనాథ్ ప్లాట్ ఓనర్ల సంఘం ఇచ్చిన ఫిర్యాదుపై స్థానికంగా విచారణ చేపట్టారు. 1985లో 184 ఎకరాల పరిధిలో 850కి పైగా ప్లాట్లతో లేఔట్ వేయగా.. తామంతా ప్లాట్లు కొన్నామని ప్లాట్ల ఓనర్లు రంగనాథ్‌కు చెప్పారు. కొందరు తమ ప్లాట్లను కబ్జా చేసి రహదారులు, పార్కులు అన్నీ కలిపేసి వ్యవసాయ భూమిగా మార్చుకున్నారని, దీనిపై సుప్రీం కోర్టు వరకు వెళ్లామని, మున్సిపల్ అధికారులు కూడా కోర్టు ఆదేశాలను పాటించడంలేదని వారు వాపోయారు. తమ ప్లాట్ల దగ్గర బౌన్సర్లను పెట్టి బెదిరిస్తున్నారని రంగనాథ్‌కు చెప్పారు. వారం పది రోజుల్లో ఇరుపక్షాలను పిలిచి మాట్లాడుతానని, ఇక్కడ ఆందోళన చేయొద్దని ప్లాట్ యజమానులకు చెప్పారు. అంతకు ముందు మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల, బోడుప్పల్ ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్ అక్కడి నుంచి వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేవాదాయశాఖ ట్రస్ట్ భూములను ఆక్రమించి ఆ పక్కనే ఉన్న లేఔట్‌ను కబ్జా చేయడానికి మాజీ ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారంటూ శ్రీమాత అరవింద కాలనీ వాసులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బోడుప్పల్ గ్రామంలో వికాస్ వెల్ఫేర్ కాలనీలో స్థానికుల ఫిర్యాదును పరిశీలించారు. గోపన్నపల్లిలో హౌసింగ్‌బోర్డుకు కేటాయించిన 60 ఎకరాల భూమిలో ఫెన్సింగ్ వేయనివ్వడం లేదంటూ స్థానిక అధికారులు ఫిర్యాదు చేయగా.. కమిషనర్ అక్కడి వారిని విచారించారు. షేక్‌పేటలోని ఓయూ కాలనీలో రోడ్ల అక్రమాలపై ఫిర్యాదు రావడంతో అక్కడి కూడా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్



బంజారాహిల్స్, తొలిఅడుగు,: న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందించేలా చూడాలని వెస్ట్‌జోన్ డీసీపీ ఆదేశించారు. దీంతో ఇటీవల బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ పోలీసులు వారంరోజులుగా నమోదైన ప్రతి ఎఫ్ఐఆర్‌ను ఎప్పటికప్పుడు ఇంటికి వెళ్లి అందజేస్తున్నారు. బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఫిర్యాదు చేసిన వెంటనే కాగ్నిజబుల్ నేరం అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, కాపీని అతడికి అందజేయడం తప్పనిసరి చేసింది. అయితే పని ఒత్తిడితో చాలావరకు ఆచరణలో సాధ్యం కావడం లేదు. అయితే ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులకు పోలీసు వ్యవస్థపై మరింత విశ్వాసం పెంచేలా చూడడం అందరి బాధ్యత అన్నారు. ఇందులో భాగంగా నిబంధనల మేరకు నేరుగా ఫిర్యాదుదారుడి ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ కాపీ అందించడంతో ఎలాంటి అలసత్వం వహించరాదని ఆదేశించారు. డీసీపీ ఆదేశాల మేరకు వెస్ట్‌జోన్ పరిధిలో నమోదవుతున్న అన్ని కేసులకు చెందిన ఎఫ్ఐఆర్‌లను నేరుగా ఇంటికి ఇవ్వడం కానీ, వేరే ప్రాంతంలో ఫిర్యాదుదారుడు నివాసం ఉంటే వాట్సాప్ ద్వారా ఎఫ్ఐఆర్ పంపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలతో పాటు తీవ్రమైన నేరాలలో బాధితులు ఫిర్యాదులు ఇచ్చిన తర్వాత మళ్లీ పీఎస్‌కు రావడం ఇబ్బందికరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఎఫ్ఐఆర్‌లు ఇంటికి పంపిస్తున్నామని ఫిలింనగర్ ఎస్‌హెచ్‌వో సంతోషం తెలిపారు. సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు మఫ్టీలో వెళ్లి అందజేస్తామని వివరించారు. దీనివల్ల ఫిర్యాదుదారులకు ఊరట కలగడంతో పాటు వేగంగా దర్యాప్తు ప్రక్రియను చేపట్టే అవకాశం సైతం ఉందని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

## అతివేగం.. అజాగ్రత్త



హయత్‌నగర్/పెద్ద అంబర్‌పేట, తొలిఅడుగు, : కుంట్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. హయత్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు శ్రీనాథ్‌రెడ్డి (24), చుంచు వర్షిత్‌రెడ్డి (23), ఎలిమేటి పవన్‌కళ్యాణ్‌రెడ్డి (24) కలిసి కారులో పసుమాముల నుంచి కుంట్లూరుకు బయలుదేరారు. అదే సమయంలో కుంట్లూరు నుంచి పసుమాముల వైపు డీసీఎం బయలుదేరింది. మార్గమధ్యలో కుంట్లూరులోని నారాయణ కళాశాల-బాసర క్యాంపస్ ఎదురుగా మూలమలుపు వద్ద అతివేగం, అజాగ్రత్తగా ఎదురెదురుగా వచ్చిన డీసీఎం, కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న పిన్నింటి చంద్రసేనారెడ్డి, చుంచు శ్రీనాథ్‌రెడ్డి, చుంచు వర్షిత్‌రెడ్డి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ ఎలిమిటి పవన్ కళ్యాణ్‌రెడ్డిని చికిత్స కోసం పోలీసులు వైద్యశాలకు తరలించారు. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను పోలీసులు, స్థానికుల సహాయంతో ఇనుప రాడ్లతో వెలికి తీసి.. పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతులంతా కుంట్లూరు గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మూలమలుపు వద్ద అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు చెబుతున్నారు. కాగా, ఘటనాస్థలాన్ని ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నవీన్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు గురించి స్థానికులు వారికి వివరించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను అక్కడ నుంచి తరలించారు.

## సర్కారు దవాఖానల్లో తగ్గిన సాధారణ ప్రసవాలు

తొలిఅడుగు, ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపడంలేదన్న విషయం తేటతెల్లమైంది. జిల్లాలోని 14 సర్వీస్ సెంటర్లు, ఓ జిల్లా ఆసుపత్రిలో ప్రసవాలు జరగాల్సి ఉండగా, వాటిలో కేవలం బార్కాస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కింగ్ కోటి జిల్లా ఆసుపత్రి మాత్రమే ముందంజలో ఉండగా.. మిగతా ఆసుపత్రుల్లో అనుకున్న స్థాయిలో ప్రసవాలు జరగడం లేదు.

గత నెలలో హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్వీస్ సెంటర్లు, కింగ్ కోఠి ఆస్పత్రితో కలిపి 967 ప్రసవాలు జరగగా.. వాటిలో 387 మందికి సిజేరియన్లు జరగడం ఆందోళన కలిగిస్తుంది. సిజేరియన్లు తగ్గించడంలో ప్రభుత్వం, వైద్యాధికారులు ఏ మాత్రం చొరవ తీసుకోవడం లేదన్నది పెరుగుతున్న సిజేరియన్లను చూస్తేనే అవగతమవుతుంది.

మిగతా వాటి పరిస్థితేంటి..?

బస్తీవాసులు, పేద ప్రజలకు సాధారణ ప్రసవాలు, 24గంటలు వైద్యసేవలు అందించేందుకు కేసీఆర్ సర్కారు ఎంతో కృషి చేసింది. అందులో భాగంగానే జిల్లాలో 14 సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేసింది. ఇందులో ప్రసవాలకు కావాల్సిన పరికరాలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేసింది. అధికారంలో ఉన్నన్ని రోజులు పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఎప్పటికప్పుడు వాకబు చేసింది. గాంధీ, ఉస్మానియా, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ లకు ప్రసవాల సంఖ్య పెరుగుతుండటంతో సర్వీస్ సెంటర్లలోనే సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బందిని నియమించింది. నిత్యం ప్రసవాలతో రద్దీగా ఉండే దవాఖానలు నేడు వెలవెలబోతున్నాయి.

జిల్లాలోని బొరబండ, అరాజ్‌పెంట, పురునాపుల్-1, యాకత్‌పురా-1, దారుల్‌షిఫా, చార్మినార్, డాక్టర్ పాల్‌దాస్, గగన్ మహల్, బేగంపేట ప్రాంతాల్లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సర్వీస్ సెంటర్లలో గతంలో ప్రసవాలు అనుకున్న స్థాయిలో జరుగుతుండగా.. నేడు అంతంత మాత్రమే జరుగుతుండటం గమనార్హం. గత నెల కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో 160 ప్రసవాల్లో 24శాతం మందికి సిజేరియన్లు జరిగాయి. బార్కాస్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 60 మందికి ప్రసవాలు జరగగా 23 మందికి సిజేరియన్లు చేశారు. జిల్లాలో సిజేరియన్లు తక్కువగా అయిన వాటిల్లో కింగ్ కోఠి, బార్కాస్‌లు ఉండటం విశేషం. మిగతా వాటిల్లో మాత్రం పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటం గమనార్హం.



# కంప్యూటర్ యుగానికి నాంది రాజీవ్ గాంధీ



తొలిఅడుగు, చిన్నకోదూరు, మే 21 : చిన్నకోదూరు మండల కేంద్రంలో ఘనంగా మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు తొలి అడుగు చిన్న కోదూరు న్యూస్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిన్న కోదూరు మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది. వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు మాట్లాడుతూ ఆయన దూర దృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్థిక వ్యవస్థ సరళీకృతం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టత వంటి ఎన్నో విప్లమాత్మక నిర్ణయాలు తీసుకున్నారు అని అన్నారు. కంప్యూటర్ యుగానికి పునాదులు వేసింది రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. సెల్ ఫోన్ వ్యవస్థకు ప్రాణం పోసింది రాజీవ్ గాంధీ అన్నారు. ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతను ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నాడు. దేశ సేవలో భాగంగా ప్రాణాలను సైతం వదులుకున్న మహా నాయకుడు అని స్మరించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేష్, మండల సీనియర్ నాయకులు పల్లె రాజు, మండల నాయకులు బొల్లం కుమార్, దానబోయిన శంకర్, కట్కూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు







తొలిఅడుగు, మణుగూరు, మే 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాయితీ కార్యాలయం గదులను పరిశీలించారు అనంతరం గ్రామస్తులతో ఆప్యాయతగా మాట్లాడి గ్రామానికి చెందిన పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ ప్రతి సమస్యకు పరిష్కారం చూస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మానవత్వ వాది పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష

**- అనాథ యువతికి వివాహం జరిపించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...**





తొలిఅడుగు, పెద్దపల్లి, మే 21 : పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం కళ్యాణ మండపంలో మానస-రాజేష్ ల కళ్యాణం జరిగింది. బాజాభజంత్రీలు మేళతాళాలు.. వేదపండితుల మంత్రోచ్చారణలు.. మధ్య ఓ అనాథ యువతికి పెళ్లి పెద్దగా వ్యవహరించి పెళ్లిచేసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. నూతన జంటను పెద్దపల్లి కలెక్టర్ ,జిల్లా అధికార యంత్రాంగం ఒక్కటైన జంటను ఆశీర్వదించారు. పెళ్ళైనా జంటకు 61,000 రూపాయలను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు.

# కనిగిరి పోలీసులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ దామోదర్



తొలి అడుగు, ప్రకాశ జిల్లా, మే 21 :కనిగిరి పట్టణంలోని స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు వివరాలు జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో వచ్చే వివిధ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కనిగిరి డిఎస్పీ తదితరులు పాల్గొన్నారు.


# అష్టకష్టాలను తొలిగించే దైవం హనుమంతుడు!





తొలి అడుగు, చిన్నకోదూరు, మే 21 : ఆంజనేయస్వామిని హిందూ ధర్మంలో రక్షకుడు, విజయ ప్రదాత, అడ్డంకులను తొలగించే దేవుడిగా భావిస్తారు అని గురుస్వామి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. హనుమాన్ దీక్ష పురస్కరించుకుని మంగళవారం రాత్రి హనుమాన్ మలాధారణ స్వాములు చిన్నకోదూర్ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి శోభయాత్ర తీసిన సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతు హనుమంతుడు ఆయన విధేయత, శౌర్యం, బలానికి ప్రతీకగా నిలుస్తారు అని. ఆంజనేయుడు తన భక్తులను మరియు శ్రీరాముని రక్షించేందుకు ప్రయత్నించాడు అని ఆయన భక్తులకు అపాయాలు రాకుండా రక్షిస్తాడు అని అన్నారు. ఆంజనేయుడు తనని నమ్మిన వారికీ సమస్త విజయాలను ప్రసాదిస్తాడని ప్రజలు నమ్ముతారు. ఆంజనేయుడు ప్రతి అడ్డంకిని తొలగించి, భక్తులకు సంతోషం, ప్రశాంతతను ప్రసాదిస్తాడు. ఆంజనేయుడిని ఆరాధించేవారు, ఆయన యొక్క విధేయత, శౌర్యం, బలం, మరియు రక్షణ కోసం ఆయనను కొలుస్తారు అని అన్నారు. హనుమాన్ శోభయాత్ర ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర, మాజీ ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు పెద్దలు, హనుమాన్ స్వాములు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, దయ్యాల పవన్, రాగిరి సాయి కుమార్, జంగిటి సాయి కిరణ్, మిట్టపల్లి సాయి తేజ, రాగిరి శివ, కోరమేన ప్రసాద్, జంగిటి రాజు, చెరుకు హరీష్, పిల్లి విజయ్, ఎయ్య రమేష్, ఇట్టమేన రవికుమార్, పిల్లి కుమార్, రజినీకాంత్, దయ్యాల నాగరాజు, వినయ్ గౌడ్, కొరిమి అరుణ్ కుమార్, రవితేజ, గొట్టిపర్తి శ్రీనివాస్, ఇట్టమేన గోపి, విష్ణు, పెదివిరి రాకేష్ రెడ్డి, గుండు అభినవ్, పూసల అవినాష్, పెసరి కౌశిక్ తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





తొలిఅడుగు, మణుగూరు, మే 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఆయన మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్య తర్వాత రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టారు అని అతను అక్టోబర్ 1984లో పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు 40 సంవత్సరాల వయస్సులో భారతదేశపు అతి చిన్న వయసులో ప్రధానమంత్రి అయ్యాడు అని అతను డిసెంబర్ 2, 1989 వరకు భారతదేశ ప్రధాన మంత్రిగా అనేక సేవలు దేశానికి అందించారని అటువంటి గొప్ప నాయకుడికి, మహనీయునికి నివాళు లర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను అని పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి,మణుగూరు టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దివంగత రాజీవ్ స్ఫూర్తితో... యువత దేశ ఐక్యత, సమగ్రతలపై దృష్టి పెట్టాలి

- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ ది
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



తొలిఅడుగు, గజ్వేల్, మే 21 :దివంగత ప్రధానీ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత దేశ ఐక్యత సమగ్రతలపై దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను దేశ ప్రజలు ఎన్నడూ మర్చిపోరని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించిన ఉగ్రముకలను మట్టుబెట్టించిన ఘనత వారికే దక్కుతుండగా, చివరకు వారి తుపాకి గుండ్లకు బలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీలకు నేరుగా నిధులు చేర్చిన ఘనత దివంగత రాజీవ్ గాంధీకి దక్కుతున్నట్లు తెలిపారు. అయితే దేశాన్ని ఆధునికరించాలనే లక్ష్యంతో కంప్యూటరీకరణపై దృష్టి సాధించగా, టెలి కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సమాచార విప్లవ పితామహుడుగా రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. అయితే కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు పేరిట విభజించి పాలిస్తున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి నక్క రాములు, కర్ణకర్ రెడ్డి, గుంటుకు శీను గాడేపల్లి శీను, నక్క రేగొండ గౌడ్, అజ్గర్, కిష్ఠ రెడ్డి, ఆంజాత్, ఉడెం శ్రీను, చేపల శేఖర్, డప్పు గణేష్, శివుడు జహంగీర్ హసన్ బాల్రెడ్డి అరుణ్ మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో కోలాహలంగా మినీ మహానాడు - భారీగా పాల్గొన్న టీడీపీ శ్రేణులు

తొలి అడుగు, ప్రకాశం జిల్లా, మే 21 : ప్రకాశం జిల్లా...యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ టీడీపీ శ్రేణుల కోలాహలంలో మినీ మహా నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా %చీ=% సెంటర్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం ర్యాలీగా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకొని తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో మహానాడు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం నియోజకవర్గ తీర్మానాలను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# స్వర్గీయ మాజీ ప్రధానికి ఘన నివాళులు

- దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన గొప్ప ధార్శనికుడు రాజీవ్ గాంధీ
- చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్



తొలి అడుగు, చిన్న కోడూరు, మే 21 : దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐటీ టెక్నాలాజీ అందించిన గొప్ప మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ అన్నారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ 38 వ వర్ధంతి సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా లో మండల నాయకుల తొ కలిసి ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు అంతేకాకుండా వారు మాట్లాడుతు దేశానీకి స్వాతాంత్రం అందించి, దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబం లో పుట్టి అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రి గా బాధ్యతలు చేపట్టి దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి శాస్త్ర సాంకేతిక, ఐటీ రంగాలను దేశానికి పరిచయం చేయడమే కాకుండా పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, ప్రజా స్వామ్యం లో ప్రతి ఒక్కరిని బాగా స్వామ్యులు చేయాలనే ఉద్దేశంతో వయోజన ఓట్ హక్కు ను 21 ఏండ్లు నుండి 18 సంవత్సరాలకు కుదించడం రాజీవ్ గాంధీ కృషి ఫలితం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సంద బోయిన పరశురాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాలరాజేష్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, జిల్లా వికలాంగుల విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సలీం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,సీనియర్ నాయకులు కొమ్ము ఎల్లయ్య, నముండ్ల వినోద్, జయంత్ మంద శ్రీకాంత్, గొట్టిపర్తి చందు, జంగాపల్లి నరేష్, పేరాబోయిన కనకరాజ్, మాసం శేషు, నక్కరాజు, కర్రె మధు, భాస్కర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# 1990-1991 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

- ఫరూక్ నగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



తొలి అడుగు, షాద్ నగర్, మే 21 : స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, స్నేహం అనే పదం లో ఎంతో ప్రేమ, ఆప్యాయత, కలగలుస్తే దానికి నిదర్శనం స్నేహం. ఏ విషయాలు అయినా మనసు విప్పి మాట్లాడేది ఒక్క స్నేహితుడితోనే, మంచి చేడు ఏదైనా సరే పంచుకునేది ఒక్క స్నేహితుడితోనే అలాంటి స్నేహితులు 34 సంవత్సరాల తరువాత కలిస్తే అది ఒక పండుగే.ఈ సందర్భంగా షాద్ నగర్ ఇదులపల్లి లో గల కోకో ప్లమ్స్ రిసార్ట్స్ లో ప్రభుత్వ పాఠశాల ఫరూక్ నగర్ షాద్ నగర్ లో 1990-91 %బూజ% బ్యాచ్ విద్యార్థులు 34 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసుకున్నారు. అందరు విద్యార్థులు కలసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్మృతులను నెమరేసుకొని ఆటపాటలతో అలరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో పలబట్ల ఆనంద్, ముబారక్ అలీ ఖాన్, కూచురి ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాస్, మంకల్ రాజు, చిన్న, మంగులాల్, సరాపు వెంకటేష్, వెంకట్ రెడ్డి సుధీర్ రెడ్డి, ఖాజాపాషా, బిక్షపతి, తుప్పుడు నర్సయ్య, రఫీ, అజ్జు, గన్ను, ముబీన్ ఖాన్,మరియు మిగతా మిత్రబృందం పాల్గొన్నారు..

# హోర్డింగుల తొలగింపు



తొలి అడుగు, ప్రకాశం జిల్లా, మే 21 : ప్రకాశం జిల్లా....పొదిలి బుదవారం ఉదయం కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి,పొదిలి వారు పట్టణం లోని చిన్న బస్టాండ్ పరిసరాల్లో పురపాలక సంఘం వారి అనుమతి లేకుండా రోడ్డును ఆక్రమించి నెలకొల్పిన హోర్డింగ్ మరియు సైన్ బోర్డులు పొదిలి పురపాలక సంఘం సిబ్బందిచే తొలగించారు, అలాగే చుట్టు ప్రక్కల ఉన్న దుకాణం దారులకు తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. అలాగే పెద్ద బస్ స్టాండు కు వెళ్ళే ప్రధాన రహదారి సర్కిల్ ను కొంతమంది ఆక్రమించి తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని పాద చారులకు మరియు వాహన దారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు అని వచ్చిన పిర్యాదు మేరకు అక్కడి షాప్ లను వెంటనే ఖాళీ చేయించడం జరిగినది. పొదిలి నుండి ఒంగోల్ వెళ్ళే ప్రధాని రహదారి మురికి కాలువ దాదాపు 10 సంవత్సరాల క్రితం పూడిక తీసి ఉన్నారు.సదరు మురికి కాలువ లో మురికి పేరుకొని పోయినందున తహసీల్దారు కార్యాలయం మరియు చుట్టుప్రక్కల ఉన్న మురికి కాలువల మురికి నీరు సాఫీగా ప్రవహించకుండా కాలువలో అడ్డగా పెద్ద పెద్ద బండ రాళ్ళు వేయటం తో వాటిని %జీజదీ% సహకారం తో తొలగించడం జరిగింది. పెద్ద బస్టాండ్ సర్కిల్ నుండి ఓబుల శెట్టి వారి వీధికి వెళ్ళు రహదారి కల్వర్టు పూర్తి గా పాడు ఐనందున కల్వర్టు తొలగించి కొత్త కల్వర్టు పనులకు శ్రీకారం చుట్టడం జరిగిని. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, %ూాజు% శంకర్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. జిల్లా పరిషత్ హై స్కూల్ గోడకు ఆనుకొని బంక్ ఏర్పాటు చేసుకొని 3000/ వసూళ్లు చేయడం గమనించి వారికి ఫోన్ ద్వారా సంప్రదించి డబ్బులు కలెక్ట్ చేయవద్దు...ఆ స్థలం పురపాలక సంబంధించినది...కాబట్టి ఎటువంటు అద్దె వసూలు చేయొద్దని హెచ్చరించడం జరిగింది. పెద్ద బస్టాండ్ సర్కిల్ లో ఉన్న %హా=% విగ్రం ప్రక్కన ఏర్పాటు చేసిన బంక్ ను కూడా తొలగించడం జరుగుతుంది. ఇప్పటినుండి ప్రజలు వ్యాపార వర్గాల వారు పొదిలి పురపాలక సంఘం వారికి చెల్లించాల్సిన అన్ని రకాల రుసుములు సకాలం లో చెల్లించి పట్టణాభి వృద్ధికి తోడ్పాటు అందివ్వ వలసినదిగా మిక్కిలి ప్రార్థిస్తున్నాను.

# సంపాదకీయం

దళిత జనబాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చ్కైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు.మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు.1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు న్కెజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితుల్కెన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు.1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**– సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి**



తొలిఅడుగు, మణుగూరు, మే 21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో–ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సై ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసును చేదించిన ఎసిపి సిహెచ్ రంగస్వామి, ఆయన బృందానికి అభినందనలు

**– అభినందించిన డిజిపి జితేందర్**



తొలి అడుగు, షాద్ నగర్, మే 21 : కడ్తాల్ పోలీస్ స్టేషన్ కేసును పరిష్కరించడంలో ఏసీపీ సిహెచ్ రంగస్వామి, మరియు ఆయన బృందం చేసిన కృషిని డీజీపీ జితేందర్ ఐపీఎస్ అభినందించారు.. కడ్తాల్ పోలీస్ స్టేషన్ ( క్రైమ్. నం. 130/24)లో సెక్షన్ 302, 202, 364, 120%దీ% ఐపీసీ, మరియు ఎస్సీ / ఎస్టి చట్టంలోని 3(2)(%ఎ%) కింద నమోదైన దారుణ హత్య కేసును గుర్తించి పరిష్కరించడంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు ఎన్. సిహెచ్ . రంగస్వామి, ఏసీపీ షాద్‌నగర్, అప్పటి సీఐ శివ ప్రసాద్, ఎస్సై వర ప్రసాద్, మరియు హెూంగార్డ్ పాండు నేతృత్వంలోని బృందాన్ని డీజీపీ జితేందర్ ఐపీఎస్ ఈరోజు అభినందించారు. ఈ బృందం యొక్క అంకితభావం, వృత్తి నైపుణ్యం మరియు న్యాయం పట్ల నిబద్ధత ప్రశంసనీయం. దర్యాప్తు పురోగతి మరియు ఫలితం పట్ల డీజీపీ జితేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తొలి అడుగు, షాద్ నగర్, మే 21 : షాద్ నగర్ మున్సిపాలిటీ లో 1,2,10,11,13,14,15 వార్డులో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ సునీత ,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ శ్రావణి నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్,శ్రీకాంత్ రెడ్డి, జ్యుమద్ ఖాన్,అందే మోహన్ ముదిరాజ్, ఇబ్రహీం,మురళి మోహన్, కొప్పునూరి ప్రవీణ్ , మాధువలు,బాలరాజు గౌడ్, సీతారాం,నవీన్,ఖదీర్,మంగ అశోక్, నీరటి వాసు, మన్నే రవి, రాజు, మనీష్,అన్వర్,శివ కుమార్, మొహమ్మద్,సాయి వంశీ, గంగానమోని సత్తయ్య,ముబారక్ అలీ ఖాన్,లడ్డు,బచ్చలి నరేష్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు..

## మన ఆర్థిక వ్యవస్థకు ఐక్యరాజ్యసమితి కితాబు

తొలి అడుగు, భారతీయులందరూ గర్వపడే ఓ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉంటే, భారతదేశం మాత్రం ప్రగతిపథంలో దూసుకుపోతోందని తెలిపింది. ఇది మన పాలకులు, ప్రజలు, వ్యాపారవేత్తల సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ఓ నివేదికలో వెల్లడించింది. దానిలో మన ఆర్థిక వ్యవస్థ పెరుగుదలను కొనియాడింది. ఈ నివేదికను ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం (డీఈఎస్ఏ)లోని ఆర్థిక విశ్లేషణ, విధాన విభాగంలోని గ్లోబల్ ఎకనామిక్ మానిటరింగ్ బ్రాంచ్ తయారు చేసింది.ఐక్యరాజ్యసమితి నివేదికలో అనేక విషయాలను వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత దేశ ఆర్థిక వృద్ధిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఇది పెద్ద దేశాల ఆర్థిక వ్యవస్థ కంటే అత్యధికమని తెలిపింది. ఈ ప్రగతి 2026 వరకూ కొనసాగుతుందని, మొత్తానికి 6.4 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025లో 2.4 శాతానికి మందగిస్తుందని అంచనా వేసింది.ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదాలు ఎక్కువయ్యాయి. దేశాల విధానాల్లో మార్పులు సంభవించాయి. దీంతో పెట్టుబడుల్లో క్షీణత ఏర్పడింది. ఇదే సమయంలో భారత దేశంలో అభివృద్ధి గణాంకాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఉత్సాహభరితమైన మూలధన మార్కెట్లు, మంచి ఉత్పత్తులు, రికార్డు స్థాయిలో ఎగుమతులు, బలమైన రక్షణరంగం దీనికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. మంచి విధాన ఎంపికలు, బలమైన దేశీయ డిమాండ్, స్థిరమైన ప్రభుత్వ వ్యయం కూడా మన ఆర్థిక వృద్ధికి కారణాలని చెప్పవచ్చు. వీటితో ప్రజలకు చక్కని ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయి. అలాగే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2025 నాటికి ద్రవ్యోల్బణం 4.3 శాతం తగ్గుతుందని అంచనా వేశారు. మన ఆర్థిక మార్కెట్లు కూడా ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. పెట్టుబడిదారులకు స్టాక్ లు లాభాలను ఆర్జించిపెడుతున్నాయి.

# తనపై ఆరోపణలు చేసిన విప్ లక్ష్మణ్ కుమార్ పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి కొప్పుల,

**– అసత్య ఆరోపణలతో అభివృద్ధి జరగదు – మాజీ మంత్రి కొప్పుల**

**– తన ఆస్తులపై విచారణను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వాగతం**




తొలిఅడుగు, ధర్మపురి, మే 21 : ధర్మారం లో జరిగిన సంఘటనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘాటుగా స్పందించారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, ధర్మారం మండలం లో జరిగిన సంఘటను ప్రజలందరూ గమనిస్తున్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి జరగలేదని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ధర్మపురి ఎమ్మెల్యే విప్ చేసిండో దానికి దీటుగా సమాధానం చెప్పడం కోసం మంగళవారం ధర్మారంలో వందలాదిమంది కార్యకర్తలు వచ్చి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందో ప్రెస్ మీట్ పెట్టి చెప్పే ప్రయత్నంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను మాట్లాడకుండా ప్రెస్ మీట్ జరగకుండా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి దౌర్జన్యం చేసిన పరిస్థితిని సమాజమంతా చూసిందన్నారు, అదేవిధంగా నిన్న సాయంత్రం మళ్ళీ ధర్మపురి ఎమ్మెల్యే వచ్చి ప్రెస్ మీట్ పెట్టి నా పైన రకరకాల ఆరోపణ చేయడం జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు, లక్ష్మణ్ కుమార్ నా ఆస్తులపై విచారణ జరిపిస్తా అన్నాడు. విచారణను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు స్వాగతించారు, ఈ సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే తనపై చేసిన ఆరోపణ కచ్చితంగా నిర్దిష్టమైన విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరారు, ఎమ్మెల్యే అభివృద్ధి పైన మాట్లాడడం వదిలేసి ఆస్తులపైన మాట్లాడుతున్నాడు...కుటుంబ సభ్యులపై మాట్లాడుతున్నాడు అభివృద్ధి విషయంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు సమాధానం చెబుతారు, లక్ష్మణ్ కుమార్ గెలిచి సంవత్సరం దాటింది, మేము 17 సంవత్సరాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినం.. చెప్పిన ఎడతెగనటువంటి కార్యక్రమాలు చేసినం సంక్షేమం,సహాయం, అనేకమందిని ఆదుకున్నం, ప్రాణాలు కాపాడడం చేసినం ఇవన్నీ ఎమ్మెల్యేకు తెలువదు, కానీ విప్ విధానం చూస్తుంటే మాత్రం ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి అభివృద్ధి విషయంలో కావచ్చు ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో కావచ్చు ఆలోచిస్తున్నట్లు మాత్రం కనబడడం లేదు, కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైన ఆయనకు గతంలో వ్యతిరేకంగా ఉన్నారో, ఏ ఏ పార్టీకి పనిచేసిండ్రో వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడమే ప్రధాన పనిగా పెట్టుకున్నాడు, ఎమ్మెల్యే ధోరణి ఈ సంవత్సరం నర కాలంలో చూసినట్లయితే ఎవరు ప్రశ్నిస్తే వారిపైన దాడులు చేయించడం, లేదంటే పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడం ఇది ఆయన సంవత్సరం నర కాలంలో చేసిన ఘనకార్యం, ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే రైతులకు సంబంధించి ఆరు సొసైటీలపై స్వయంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కంప్లైంట్ ఇచ్చి దానిపై విచారణ చేయాలని చెప్పి లెటర్ ఇవ్వడం జరిగింది, రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే చేయని ఘనకార్యం ఈ ఎమ్మెల్యే చేసి ఆరు సొసైటీలపై కంప్లైంట్ ఇస్తే వాళ్లు అందులో ఏ అవకతవక జరలేదని కోర్టుకు వెళ్తే, లక్ష్మణ్ కుమార్ కు కోర్టు మొట్టికాయలు వేసిన తర్వాత కూడా బుద్ధి రాలేదన్నారు, అదేవిధంగా ఎక్కడ చూసినా గతంలో జరిగిన మంచి పనులను అడ్డుకోవడమే పని గా పెట్టుకున్నాడు, చెగ్యాం గ్రామం వెల్గటూర్ మండలం ఇతర మండలాల్లో కొంతమంది ఎస్సీ, బిసిలు గతం నుండి సాగు చేస్తున్న భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వంలో మా ప్రభుత్వం లో సర్టిఫికెట్లను రెడీ చేస్తే, అవన్నీ కూడా ఆపించిన ఘనత విప్ లక్ష్మణ్ కుమార్ అని అన్నారు, కొంతమందికి పట్టా సర్టిఫికెట్లు ఇస్తే వాటిని రద్దు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఘనత నీది కాదా, ధర్మపురి లో ట్రాక్టర్ వాళ్ళు బిఆర్ఎస్ పార్టీ కి మద్దతు ఇస్తే, ఆరు నెలలు ట్రాక్టర్లు నడవకుండా చేసి వాళ్ళ కడుపు కొట్టింది నువ్వు కాదా, లక్ష్మణ్ కుమార్ నా ఆస్తుల గురించి మాట్లాడుతున్నావు కదా, నీ ఆస్తుల గురించి ఎన్నడూ మాట్లాడలేదు, మా ప్రభుత్వంలో నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం లోని జార్జి రెడ్డి గూడెంలో ఇసుక క్వారీ నిర్వహించావు.. నీ బతుకు దెరువు ఏదో నువ్వు చూసుకున్నావు కానీ నేను ఎన్నడూ మాట్లాడలేదు.. నా కుటుంబం సభ్యుల గురించి మాట్లాడుతున్నావు, ఇది పద్ధతేనా, ఇంత నీచానికి దిగజారి మాట్లాడం ఎన్నడూ చూడలేదు..! నీ పేరు కూడా ఎత్తలేదు 20 సంవత్సరాల కాలంలో, ఏది పడితే అది మాట్లాడుతున్నావు, నా ఆస్తులు గురించి మాట్లాడుతున్నావు, మేము అడగాలనుకుంటే నువ్వు ఎక్కడ ఉంటావు, మాజీ మంత్రి మల్లారెడ్డి దగ్గర నాకు వెయ్యి గజాల భూమి ఉంది, ఆ భూమిని ఆక్రమించిండు, ఆ భూమి ఎలా కొనుగోలు చేసావు. అక్కడ ఒక్క గజం విలువ లక్ష రూపాయలు ఉంటుంది ఎక్కడ కెల్లి వచ్చింది సంవత్సరం నర తిరగలే కానీ కరీంనగర్ లో ఇల్లు ఎట్లా కడుతున్నావ్, హైదరాబాద్ లో విల్లా ఎట్లా కొన్నవ్...? అది ఇంకా రిజిస్ట్రేషన్ కాలేదని తెలుసు, ఈ మధ్యలోనే రిజిస్ట్రేషన్ కూడా పూర్తవుతుంది నేను ఎన్నికల అఫిడవిట్ లోనే నాకు ఎన్ని ఆస్తులు ఉన్నయో పూర్తిగా వివరంగా రాసి ఇవ్వడం జరిగింది, వాటిపై ఎన్ని ఎంక్వయిరీలు చేపిస్తావో చేయించుకో, ధర్మపురి ప్రజలకు జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు నేను కొత్తేమీ కాదు 30 సంవత్సరాల సుదీర్ఘమైనటువంటి రాజకీయ జీవితం గడిపి ప్రజలతో సాధారణంగా ప్రజలతో కలిసి మెలిసి మమేకమై పని చేసిన నన్ను ఆరు సార్లు ప్రజలు ఆశీర్వదించిన సంగతి లక్ష్మణ్ కుమార్ నీకు తెలియదా, అయినా ఈ పగటి వేషాలు వేసుకుంటూ గడ్డం పెంచుకొని అంగీలు చించుకుని నాకు 2018 ఎన్నికల్లో అన్యాయం జరిగిందని ధర్మపురి ప్రజలను తప్పు దోవ పట్టించావ్, ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ గారు లక్ష్మణ్ కుమార్ కు సూటిగా ఓ ప్రశ్న అడిగారు, ఎన్నికల లెక్కింపులో లక్ష్మణ్ కుమార్ ఉన్నాడా, లేదా కొప్పుల ఈశ్వర్ ఉన్నాడా, గంటల తరబడి కౌంటర్ హాల్ లో లక్ష్మణ్ కుమార్ రే ఉన్నాడని 268 బూత్ లకు సంబంధించి మీ నాయకులు ఉన్నారు, అందరు అధికారులు ఉన్నారు, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఎన్నికల ప్రధాన అధికారి ఉన్నాడు, వారి అందరి సమక్షంలోనే ఎన్నికల లెక్కింపు జరిగింది, అయినప్పటికీ ఇప్పటివరకు మాట్లాడుతూనే ఉన్నావు, కంచంలో అన్నం గుంజుకున్నడని, అసలు లక్ష్మణ్ కుమార్ నీకు జ్ఞానం ఉందా, హైకోర్టు తీర్పిచ్చి ఇదంతా తప్పు అని చెప్పిన తర్వాత కూడా మళ్లీ మళ్లీ మాట్లాడి హైకోర్టును మరియు ఎన్నికల సంఘాన్ని కించపరిచేటట్లు మాట్లాడుతున్నావు, అదేవిధంగా ఇప్పటివరకు దేశ చరిత్రలోనే %ఈవీఎం% లు ట్యాంపరింగ్ చేయడం అనేది ఎక్కడ లేదు, అయినా నువ్వు చెప్పిన తప్పుడు మాటలు నమ్మి ప్రజలు నిన్ను గెలిపించిండ్రు, ఎమ్మెల్యే గా గెలిచావు కదా ఈ ఐదు సంవత్సరాలు ఏంత అభివృద్ధి చేస్తావో చేయ్, నీ గురించి మాట్లాడినమా, నువ్వే ప్రెస్ మీట్ పెట్టావు కదా.. అభివృద్ధి పై ప్రజలు ప్రశ్నిస్తే తప్పించుకోవడం కోసం నాపై రకరకాల ఆరోపణలు చేస్తున్నావ్. నా కుటుంబంపై, ఆస్తులపై ఆరోపణలు చేస్తున్నావ్ కచ్చితంగా ఆస్తులపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు, అదేవిధంగా లక్ష్మణ్ కుమార్ నీ చిత్తశుద్ధిని కూడా నిరూపించుకోవాలి, ఈరోజు నా కుటుంబం గురించి మాట్లాడావు నీ కుటుంబం గురించి మాట్లాడాలా, ఇద్దరు భార్యలు ఉన్నోళ్లు ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయొచ్చు నా.. భారత రాజ్యాంగం ప్రకారం ఇద్దరు భార్యలు ఉన్నోళ్లు ఎవరు కూడా ఎన్నికల్లో పోటీ చేయరాదు. ఇలాంటి మాటలు ఎక్కడైన మాట్లాడినమా.. ఎవరి కుటుంబ విషయాలు వాళ్ళకు ఉంటై .. అభివృద్ధి గురించి నువ్వు మాట్లాడుతున్నావు, బిఆర్ఎస్ పార్టీ ఏం చేయాలేదు అన్నావు. ప్రతి గ్రామంలో కెసిఆర్ గారి ప్రభుత్వం లో కొప్పుల ఈశ్వర్ హయాంలో చేసిన ప్రతి అభివృద్ధి ప్రజల మనస్సుల్లో ఉంది, వాళ్ల కళ్ల ముందు ఉంది, లక్ష్మణ్ కుమార్ నీకు కనబడకపోతే నీ దురదృష్టం, కాబట్టి ఇవన్నింటిని తప్పించుకోవడం కోసం రకరకాల ఆరోపణలు చేస్తున్నావ్ నువ్వు మాపై చేసిన ప్రతి ఆరోపణలు ప్రజలు నమ్మిం నిన్ను గెలిపించిండ్రు ఇవాళ లక్ష్మణ్ కుమార్ నువ్వు ఏం చేయకుండా మళ్ళీ ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నిస్తున్నావు అందరికీ అర్థం అయింది.. ధర్మపురి నియోజకవర్గం ఏ మండలం, ఏ గ్రామంలో ఏ సమస్య ఉందో ఒక్క రివ్యూ చేయకుండా అభివృద్ధిని పట్టించుకోకుండా, ఎక్కడ పనుల ఆగిపోయి ఉంటే, నీపై నమ్మకం లేక ఎవరు పనులు చేయడం లేదు.. ధర్మపురి నియోజకవర్గంలో ఏ గ్రామంలో మండలం లో నేను ఏ విధంగా అభివృద్ధి చేసానో ప్రజలందరికీ తెలుసు. ప్రజా జీవితంలో గొప్పగా ఉండే ప్రయత్నం చెయ్.. ఈ చిల్లర మాటలు మానుకో.అని ఎప్పటికైనా న్యాయం ధర్మమే గెలుస్తుందని హితవు పలికారు.

# పసిడి ప్రియులకు షాక్..



తొలిఅడుగు, గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి రూ.97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ.89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.96,900 లుగా ఉంది. హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,07,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,07,900లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,450, 24 క్యారెట్ల ధర రూ.97,570 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల రేటు రూ.97,420 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

# ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్..

## దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు




తొలిఅడుగు, మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యాచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి. సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు. టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు.

## అహ్మదాబాద్‌లో ఫైనల్ సమరం



తొలిఅడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025 ముగింపు దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. జూన్ 3న జరిగే ఫైనల్‌తో మెగా టోర్నమెంట్‌కు తెరపడనుంది. నిజానికి ఐపిఎల్ సమరం మే 25న ముగియాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఐపిఎల్‌ను కొన్ని రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేయక తప్పలేదు. ఐపిఎల్ రెండో దశ పోటీలకు మే 17న తెరలేచింది. ఇప్పటికే లీగ్ దశ వేదికలను ప్రకటించారు. మ్యాచ్‌లు కూడా జరుగుతున్నాయి. తాజాగా ప్లేఆఫ్‌కు ఆతిథ్యం ఇచ్చే వేదికలను కూడా బిసిసిఐ మంగళవారం ప్రకటించింది. ముందు నిర్ణయించిన ప్రకారం ఫైనల్‌తో పాటు క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లకు కోల్‌కతా నగరం ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. హైదరాబాద్‌లో క్వాలిఫయర్ 1తో పాటు ఎలిమినేటర్ మ్యాచ్ నిర్వహించాల్సి ఉండేది. కానీ ఐపిఎల్ వాయిదా పడడంతో వేదికలను కూడా మార్చారు. జూన్ 3న జరిగే ఫైనల్‌కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. క్వాలిఫయర్ 2కు ఇక్కడే జరుగనుంది. ఇక క్వాలిఫయర్ 1తో (%శ్రూ 2025 టఱఱఖుశ్రీ%) పాటు ఎలిమినేటర్ మ్యాచ్‌కు చండీగఢ్ సమీపంలో కొత్తగా నిర్మించిన ముల్లాన్‌పూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ప్లేఆఫ్ మ్యాచ్‌లను ఈ రెండు స్టేడియాల్లో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అంతేగాక వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బెంగళూరులో జరగాల్సిన రెండు మ్యాచ్‌లను లక్నోకు మార్చారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారత దేశంలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో ముందు జాగ్రత్తగా బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లను ఉత్తర భారత దేశానికి మార్చారు. ఇదిలావుంటే హైదరాబాద్ ఆతిథ్య ఇవ్వాల్సిన ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ఇతర చోటికి తరలి వెళ్లడంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. లీగ్ దశ మ్యాచ్‌ను కూడా హైదరాబాద్‌కు బదులు జైపూర్‌కు తరలించారు. తాజాగా ప్లేఆఫ్ వేదికలను కూడా ఉప్పల్ నుంచి వేరే చోటికి మార్చడంతో అభిమానులు నిరాశలో కూరుకు పోయారు.

## ఇరు జట్లకు కీలకం



తొలిఅడుగు, ఐపిఎల్ సీజన్ 2025లో భాగంగా బుధవారం జరిగే కీలక మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. ఇందులో గెలిచే జట్టుకు ప్లేఆఫ్ అవకాశాలు మెరుగవుతాయి. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. ఇరు జట్లు కూడా ఈ మ్యాచ్‌ను సవాల్‌గా తీసుకున్నాయి. ఢిల్లీ ఆరంభ దశలో బాగా ఆడగా ముంబై మధ్యలో పుంజుకుంది.ఇటు ముంబై అటు ఢిల్లీ మరో రెండేసి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ముంబై ప్లేఆఫ్‌కు చేరుకుంటోంది. ఒక వేళ ఓడినా మరో ఛాన్స్ ఉంటుంది. ఢిల్లీ ఓడితే మాత్రం నాకౌట్ రేసుకు దూరమవుతోంది. ప్రస్తుతం ఢిల్లీ 13 పాయింట్లతో ఉండగా ముంబై ఖాతాలో 14 పాయింట్లు ఉన్నాయి. సొంత గడ్డపై పోరు జరుగుతుండడం ముంబైకి సానుకూలంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లేఆఫ్ బెర్త్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. అయితే కీలక ఆటగాళ్లు విల్ జాక్స్, రికెల్‌టన్‌లు జట్టుకు దూరం కావడం కాస్త ఇబ్బంది కలిగించే అంశంగా చెప్పొచ్చు. ఈ సీజన్‌లో వీరిద్దరూ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించారు. జాక్స్, రికెల్‌టన్ దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ నిలకడైన ఆటను కనబరిచారు. వీరి లేని లోటును పూడ్చడం అనుకున్నంత తేలికేం కాదు. అయితే జానీ బెయిర్‌స్టో, చరిత్ అసలంక జట్టులోకి రావడం కాస్త ఊరట కలిగించే అంశంగా చెప్పాలి. బెయిర్‌స్టోకు ఐపిఎల్‌లో మంచి రికార్డు ఉంది. అసలెంకలో కూడా అపార ప్రతిభ దాగివుంది. రిచర్డ్ గ్లీసన్ కూడా జట్టులోకి వచ్చాడు. ఇదిలావుంటే ముంబై ఆశలన్నీ ఓపెనర్ రోహిత్ శర్మ, స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్‌పైనే నిలిచాయి. ఈ సీజన్‌లో ఇద్దరు అత్యంత నిలకడైన ఆటతో జట్టును ఆదుకుంటున్నారు. రోహిత్, సూర్యలు ఫామ్‌లో ఉండడం ముంబైకి కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. ఈ మ్యాచ్‌లో కూడా వీరిద్దరూ చెలరేగేందుకు సిద్ధమయ్యారు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా వీరికి ఉంది. తిలక్‌వర్మ, అసలంక, కెప్టెన్ హార్దిక్ పాండ్య, బెయిర్‌స్టో తదితరులతో ముంబై బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. అంతేగాక బౌల్ట్, బుమ్రా, కర్ణ్ శర్మ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు జట్టులో ఉన్నారు. రెండు విభాగాల్లోనూ బలంగా ఉన్న ముంబై ఈ మ్యాచ్‌లో ఫెవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

## అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు



తొలిఅడుగు, మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు అని యువ క్రికెటర్లకు ఎంఎస్ ధోని సూచనలిచ్చారు. ఐపిఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్ అనంతరం ధోని యువ క్రికెటర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. " మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయాలనుకున్నప్పుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్స్‌లు కొట్టగల సామర్థ్యం వారి సొంతం " అని మ్యాచ్ అనంతరం ధోని అన్నారు. అలాగే మ్యాచ్‌లో తమ టీం ప్రదర్శన గురించి కూడా ధోనీ మాట్లాడుతూ %శ్రీ% " మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం. పేసర్ కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు " అని ఎంఎస్ ధోనీ వివరించారు.

## బెయిర్‌స్టోకు రూ.5.25 కోట్లు

తొలిఅడుగు, ఇంగ్లాండ్ క్రికెటర్, వేలంలో అమ్ముడుపోని ఆటగాడు జానీ బెయిర్‌స్టో గరిష్టంగా నాలుగు మ్యాచులకు రూ.5.25 కోట్లు అందుకోనున్నాడు. ఐపీఎల్18 ప్లే ఆఫ్స్‌కు ఇంకా బెర్త్ ఖాయం చేసుకోని ముంబయి ఇండియన్స్.. ముగ్గురు విదేశీ క్రికెటర్లను కొనుగోలు చేసింది. జానీ బెయిర్‌స్టో సహా రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లాండ్), చరిత్ అసలంక (శ్రీలంక) ముంబయి ఇండియన్స్ తరఫున ఆడనున్నారు. గ్లీసన్‌కు రూ.1 కోటి ఇవ్వనుండగా. అసలంక రూ.75 లక్షలు అందుకోనున్నాడు. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ముంబయి ఇండియన్స్ తీసుకున్న ప్రత్యామ్నాయ ఆటగాళ్ల ఒప్పదం ప్లే ఆఫ్స్ నుంచి అమల్లోకి రానుంది. ముంబయి ఇండియన్స్ జట్టులోని విల్ జాక్స్, రియాన్ రికెల్టన్, కార్బిన్ బాచ్‌లు గ్రూప్ దశ మ్యాచుల తర్వాత అందుబాటులో ఉండటం లేదు. విల్ జాక్స్ వెస్టిండీస్‌తో వైట్‌బాల్ సిరీస్ కోసం వెళ్లనుండగా.. రికెల్టన్, బాచ్‌లు ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ కోసం ఇంగ్లాండ్‌కు వెళ్లాల్సి ఉంది. ప్లే ఆఫ్స్‌లో చోటు కోసం ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీపడుతున్న ముంబయి ఇండియన్స్.. ముందుగానే ముగ్గురు విదేశీ క్రికెటర్లను జట్టులోకి తీసుకుని డ్రెస్సింగ్‌రూమ్ వాతావరణానికి అలవాటు పడేలా చేయనుంది!.



## రాణించిన శ్రీకాంత్



తొలిఅడుగు, పురుషుల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1, భారత వెటరన్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ మలేషియా మాస్టర్స్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో ఆకట్టుకున్నాడు. మంగళవారం జరిగిన అర్హత రౌండ్‌లో వరుస విజయాలు సాధించిన కిదాంబి శ్రీకాంత్ ప్రధాన టోర్నమెంట్‌కు చేరుకున్నాడు. చైనీస్ తైపీ షట్లర్ హుయాంగ్ యుపై 9-21, 21-12, 21-6తో మూడు గేముల మ్యాచ్‌లో శ్రీకాంత్ విజయం సాధించాడు. తొలి గేమ్‌లో నిరాశపరిచినా.. వరుస గేముల్లో సత్తా చాటాడు. అంతకుముందు, చైనీస్ తైపీకే చెందిన మరో షట్లర్ కుయాన్ లిన్‌పై 21-8, 21-13తో శ్రీకాంత్ అలవోక విజయం సాధించాడు. పురుషుల సింగిల్స్ ప్రధాన డ్రా తొలి రౌండ్లో నేడు ఆరో సీడ్ చైనా ఆటగాడు జుయాంగ్ జుతో శ్రీకాంత్ తలపడనున్నాడు. భారత అగ్రశ్రేణి షట్లర్లు పి.వి సింధు, హెచ్.ఎస్ ప్రణరు సైతం నేడు తొలి రౌండ్లో బరిలోకి దిగుతున్నారు. క్వాలిఫయింగ్ రౌండ్‌లో శ్రీకాంత్ మినహా ఇతర షట్లర్లు తేలిపోయారు. పురుషుల సింగిల్స్‌లో తరుణ్ మానెపల్లి 13-21, 21-23తో, శంకర్ ముతుస్వామి 20-22, 20-22తో ఓటమి చెందారు. మహిళల సింగిల్స్‌లో అన్మోల్ 14-21, 18-21తో తేలిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మోహిత్, లక్షిత జోడీ 15-21, 16-21తో వరుస గేముల్లో చేతులెత్తేసింది.